
క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preacherstracts.com
మే
2022
SONY

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. దేవుడైన యేసు - కె.జి. కుమార్
2. హబక్కూకు - జి. సుదర్శనం
3. నీవు ఏ గుంపులో ఉన్నావు? - డి. శ్రీధరరావు
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 103 - కె. సంధ్యారాణి
5. ప్రసంగ వ్యాసము - కె.జి. కుమార్


## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీ చందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000018487



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 6309686167

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.com

# క్రైస్తవవార్త

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 25 | మే 2022 | సంచిక 5


## దేవుడైన యేసు

ప్రియ పాఠకులారా ఒక ఘోరమైన ఆలోచనలు సాతానుడు నేడు క్రైస్తవుల తలంపులలోనికి తీసుకొని వచ్చుచున్నాడు. బైబిలును చదువుచున్నారు గాని క్రీస్తును గూర్చిన జ్ఞానము ఏమిటో వారు బైబిలు నుండి గ్రహించలేకపోవడము చాలా, చాలా విచారము. ఎందుకనగా బైబిలు బోధించని అనేక విషయములు నేడు యౌవ్వనులైన సువార్తికుల మధ్య వినబడుట మనము నేడు చూచుచున్నాము. అంత్యకాలములో ఇది సంభవించునని మన ప్రభువు మరియు అపొస్తలులు బోధించగా మనము చూచుచున్నాము.

అపొస్తలుడైన పౌలు, క్రీస్తు మర్మము, సువార్త మర్మము. పరలోక రాజ్యమర్మము (మత్త. 13:11, మార్కు 4:11, రోమా 16:25) దేవుని జ్ఞాన మర్మము (1 కొరి. 2:7), దేవుని మర్మము (1 కొరి. 4:1) ఇంకను అనేకమైనవాటిని దేవుడు మర్మములుగా దాచి వాటిని తన ఆత్మ ద్వారా, అపొస్తలులకు తెలిపెనను విషయము మనకు విదితమే. అయితే ఆ మర్మములన్నియు గ్రహించుటకు ఆత్మను కలిగినవారము కావలెనని తండ్రి తన్ను అడుగువారందరికి నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహించును (లూకా 11:13). అటువలే పౌలుగారు కూడా "మనకైతే దేవుడు వాటిని తన **ఆత్మ**వలన బయలుపరచి యున్నాడు; ఆ **ఆత్మ** అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకేగాని

మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని **ఆత్మ**కేగాని మరి ఎవనికిని తెలియవు. దేవునివలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవునియొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక **ఆత్మ**సంబంధమైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూచుచు, **ఆత్మ** నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని **ఆత్మ** విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి; అవి **ఆత్మా**నుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు. ఆత్మసంబంధియైనవాడు అన్నిటిని వివేచించును గాని అతడెవనిచేతనైనను వివేచింపబడడు'' (1 కొరి. 2:10-15).

కాబట్టి దేవుని ఆత్మను పొందనివాడు దేవుని సంగతులను గ్రహించుట కష్టము. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు (1 కొరి. 2:14). కాబట్టి దేవుని ఆత్మగలిగి ఆలోచించుట ముఖ్యము.

అసలు విషయమునకు వద్దాము. 8/4/22 తేదీన వినుకొండ విసన్నపేటలో సహో. అనిల్‌కుమార్‌గారు నడిపించుచున్న చర్చ్ బిల్డింగ్‌లో సువార్తికుల మీటింగ్ జరిగినది. అందు సాయంత్రం క్లాసులో శ్రీనుబాబు అను యౌవ్వనుడు వాక్యోపదేశము చేయుట జరిగినది. దానిలో అతడు చాలా నేర్పరిగా వాక్యమును బోధించుచూ చివరిలో "యేసు 200 శాతం దేవుడే కాని క్రైస్తవులకు దేవుడు కాడు'' అని వక్కాణించి 2 లేక 3సార్లు రిపీటు చేస్తూ చెప్పుట జరిగినది. ఆ సమయములో నేను అతనిని స్టేజిపై నుంచి దిగిపో అనడము జరిగినది.

ఈ సందర్భముగా యేసు దేవత్వమునుగూర్చి కొన్ని వివరణాత్మకమైన విషయములు పరిశీలింతుము. "పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్'' (రోమా 9:5, 1 యోహా. 5:20). ఆమెన్ అను పదము ఇచ్చట పౌలుగారు వ్రాయుటములో అర్థమేమిటో మనము తెలుసుకొనవలెను. ఆమెన్ అనగా "Verily, so be it" "Verily" అనగా నిజముగా, వాస్తవముగా, నిశ్చయముగా, "so be it" అనగా "అలా వుండు'' "అలాగునౌను గాక", ఆమెన్ అను మాటలో ఆయన

(యేసు) దేవుడై యుండి నిరంతరము ఆరాధనకు పాత్రుడను విషయమును వివిధపర్చుచున్నాడు గదా.

ఇకపోతే "ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్" (రోమా 9:5బి). వ్యాకరణ విధానములో ఆలోచించిన యెడల అతని స్తుతి పలుకులు ఇలా వ్రాసారు.

["శరీరమునుబట్టి" అనే ప్రయోగాన్ని పౌలు ఉపయోగించాడు ఎందుకంటే శరీర సంబంధమైన (మానవ) పక్షంగా యేసు తన యూదా పితరులనుండి వచ్చారు (రోమా 1:2-4, మత్త. 1:1-25). ఆత్మసంబంధమైన (దేవుని) పక్షంగా యేసు పరలోకము నుండి వచ్చినవారు (లూకా 1:26-35).

"ఎవరి గుండా క్రీస్తు వస్తారో" అని అపొస్తలుడనలేదు ఎందుకంటే క్రీస్తు (యేసు) అంతకుముందే వచ్చారు. యేసును మెస్సీయాగా అంగీకరింపని అనేకమంది యూదులు యింకను మెస్సీయా రావాలని ప్రార్థిస్తారు. Gerald R. Cragg యిలా రాశాడు, "అంధత్వం విపత్కరమైనది కాని మహిమాయుక్తమైన తన సొంత వారసత్వం విషయమై గుడ్డిగా ఉండడం మాటలలో వ్యక్తపరచలేనంత భయంకరమైన సంఘటనయై ఉంటుంది."

ఇశ్రాయేలీయులపై దేవుని దీవెనలను ప్రత్యేకించి యేసు యొక్క దీవెనను పౌలు ముగిస్తుండగా, అతడు ఉద్వేగంచేత జయింపబడినవాడై ప్రభువును స్తుతించడానికి ఆగాడు. "... క్రీస్తు ... సమస్తమునకు పైనున్నవాడు, దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్" (రోమా 9:5బి, సి). అతని స్తుతి పలుకులు క్రీస్తు మొదట "సమస్తము పైన" ఉన్నట్టు గుర్తిస్తున్నాము. యేసు భూమిని విడిచి వెళ్లడానికి కొంత ముందుగా, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారమియ్యబడి యున్నదని" చెప్పారు (మత్త. 28:18). ఆయన ఆరోహణమైన పిమ్మట, ఆయన దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి (మార్కు 16:19), అక్కడనుండి ఆయన ఏలుబడి చేస్తున్నారు (1 కొరి. 15:25).

స్తుతి పలుకులలో తరువాత ఈ మాటలున్నాయి. "దేవుడు నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు." ఇది ప్రాథమికంగా, "నిరంతరము స్తోత్రార్హుడైన దేవుడు"

(NKJV). వ్రాతలోని విరామ సమయాలు అది భాషలోనే తక్కువగా వాడబడినందున, "over all" తరువాత (,) కామా రావాలో, లేక (.) చుక్క రావాలో నిశ్చయంగా చెప్పవల్లపడదు. ఆ ప్రయోగం (,) కామా తరువాత (NASB, KJV, NIVలలో వలె) వచ్చినట్టయితే, "దేవుడు నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడనేది" ప్రభువైన యేసుకు సూచిస్తుంది. అది (.) చుక్క తరువాత వచ్చిందంటే (NCV; NEB చూడు), వచనం 5 ముగింపు మాటలు దేవునికి వర్తిస్తాయి.

కనీసం రెండు కారణాలను బట్టి, "దేవుడు నిరంతరం స్తోత్రార్హుడై యున్నాడు" అనే మాటలు యేసు దేవత్వాన్ని సూచిస్తున్నాయి. మొదటిది, అది క్రైస్తవ రచయితలు ఈ మాటలను క్రీస్తుకు వర్తింపజేశారు. రెండవది, "శరీరమునుబట్టి" అనేదాన్ని సమం చేసే ఏదో ఒకటి అవసరమై యుంటుంది. "శరీరమునుబట్టి," యేసు ఒక ఇశ్రాయేలీయుడు, కాని "ఆత్మనుబట్టి," "ఆయన నిరంతరము స్తోత్రార్హుడైన దేవుడు." "Over all"కు తరువాత (.) పెట్టినా, కుమారుడైన దేవుడు యింకను పౌలు మనస్సులో ఉండవచ్చు.

"(NIV) తర్జుమా ఖచ్చితమైనదని ఊహించి (క్రొత్త నిబంధన) అంతటిలో కన్పించే క్రీస్తుయేసుయొక్క దేవత్వపు మిక్కిలి తేటైన ప్రతిపాదలన్నిటిలో" రోమా 9:5 ఒకటని Walter W. Wessel పిలిచాడు. "సంబంధిత విషయం చిక్కుతో కూడింది, అయితే వ్యాకరణమందలి వాక్య పరిచ్ఛేదము మరియు సందర్భము 'కామా'తో కూడి ఉంది కనుక, ఈ వచనం క్రొత్త నిబంధనలో యేసును 'దేవుడుగా' నిర్ద్వందంగా పరిగణించిందని" Moo వ్రాశాడు] (సేకరణ : ట్రూత్ ఫర్ టుడే రోమీయులకు, 4 (బెంగుళూరు 2006) (Vol - pp 12,13).

["... నరులను చేయుదము" (ఆది 1:26) అని తండ్రియైన దేవుడు అన్నప్పుడు, సృష్టి నిర్మాణ కార్యక్రమములో కుమారుడైన దేవుడు సంబంధం కలిగియున్నట్టు ముందుగానే గమనించడం జరిగింది. దేవత్వంలోని రెండవ వ్యక్తి పాత నిబంధనలో "యెహోవా దూతగా" తెలియబడినట్టు చాలామంది వ్యాఖ్యాన కర్తలు నమ్ముతారు (ఆది 16:7, 22:15-16, 31:11,13, నిర్గ. 3:2-4). ఏది యెలాగున్నా, "యెహోవా దూత" - కుమారుడైన దేవుడైయున్నట్టయితే, ఆయన ఆరాధనను నిరాకరించే వాడు కాడు (న్యాయాధి. 13:16). యేసును గూర్చి తండ్రియైన దేవుడు, "దేవదూతలందరు

ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు" (హెబ్రీ 1:6). యెహోవా దూత ప్రముఖమైన వ్యక్తియే గాని, అతడు దేవత్వంలోని రెండవ వ్యక్తి కాడు.

అగ్నిగుండములో నెబుకద్నెజరు చూచిన నలుగురు మనుష్యులను గూర్చి మాట్లాడినప్పుడు ("నాల్గవవాని రూపము దేవతల రూపమును పోలినదని" చెప్పాడు, దాని. 3:25). KJVలో దేవుని కుమారుని పోలినదనే తర్జుమాను చూచినవారు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలతో యేసు ఉన్నారని తలంచేలా కొందరిని చేసింది. ఆయన అయ్యుండవచ్చు, కాని అక్షరార్థంగా చూస్తే అది సరిగా ఉన్నట్టు గోచరించదు. నెబుకద్నెజరు ఎరిగినట్టు "నాల్గవవాని రూపము దేవతల రూపమును పోలినది" అనే తర్జుమా సరిపోతుంది. విగ్రహారాధికుడైన నెబుకద్నెజరు దేవత్వంలో రెండవ వ్యక్తియైన దేవుని కుమారుని గూర్చి ఎరగడం అసమంజసం.

పాత నిబంధన దినాల్లో దేవత్వంలోని రెండవ వ్యక్తి చురుకుగా పని చేస్తున్నట్టు స్పష్టంగా ఉంది. ఆయన సృష్టికర్తయై యుండడం మాత్రమే గాక, ఆయన ఇశ్రాయేలీయులతో అరణ్యంలో ఉన్నాడు. ఆత్మసంబంధమైన బండగా ఆయన వారిని వెంబడించాడు. ఆ బండలో నుండి నీళ్లను వారు త్రాగారు (1 కొరి. 10:4).

ఒక భావంలో నరులందరు దేవుని కుమారులై యున్నారు (లూకా 3:38). మరొక భావంలో దేవదూతలు దేవుని కుమారులనబడ్డారు (యోబు 1:6, 2:1. కాని యేసు మాత్రమే ప్రత్యేకమైన భావంతో దేవుని కుమారుడనబడ్డాడు (కీ. 2:7, యోహా. 1:18). ఆయన ఒక్కడే జనతైక కుమారుడు, ఆయన అద్వితీయుడు. భౌతికంగా పరిశుద్ధాత్మవలన కన్యయైన మరియకు పుట్టాడు (లూకా 1:35). అయితే, ఈ బేత్లెహేము యొక్క ప్రవచన సంఘటన ("నేడు నేను నిన్ను కనియున్నాన"నే ప్రవచనం, కీ. 2:7). ఆనందభరితుడైన తండ్రికి సంబంధించింది కాదు. కానీ అది ప్రభువైన యేసు పునరుత్థానాన్నీ, దేవుని సముఖంలో కిరీటం ధరింపబడి యాజకుడుగా అభిషేకింపబడిన దానికి పరలోకపు ఆనందాన్ని అలంకార రూపంలో తెలిపేదైయుంది (అపొ. 13:33, హెబ్రీ 1:5, 5:5).

దేవత్వంలోని రెండవ సభ్యుడుగా ఆయన ఎన్నడును అక్షరార్థంగా కనబడినవాడు కాడు. పుట్టినవాడైన కుమారుడు ఎన్నడును తండ్రియంత వయస్సు గలవాడై యుండడు. యేసు కనబడినవాడైనట్టయితే, ఆయన మొదటివాడై యుండడు (ప్రక.

1:17). దేవుడు సృష్టించిన దానికి ఆయన ఆరంభమైనవాడు కాడు, కాని ఆయన దానిని ఆరంభించినవాడై యున్నాడు (ప్రక. 3:14). ఆయన తానే ఆరంభమై యున్నాడు (ప్రక. 22:13). ఆయనకు ముందుగా ఉన్నదేదీ లేదు, ఎందుకంటే ఆయన కాలమునకు అతీతుడు) (మీకా 5:2, ప్రక. 1:17). అందువలన, అలంకార భావంలోనే యేసు దేవుని కుమారుడుగా పిలువబడ్డాడు. ఆయన ఏ భావంతో దేవుని కుమారుడై యున్నాడో, ఆ భావంలో సమస్త నరులకు ఆయన ఎంతో హెచ్చయినవాడును, దేవదూతలకంటె ఎంతో హెచ్చయినవాడై యున్నాడు. ఆయన దేవునికంటె తక్కువవాడు కాడు.

తండ్రియైన దేవుని కంటెను, పరిశుద్ధాత్మ దేవుని కంటెను ఆయన తక్కువైన దేవత్వం గలవాడు కాడు. మరొక సంతోషభరితమైన ప్రవచనంలో, క్రీ.శ. 30లో పెంతెకొస్తున తన కుమారునికి పట్టాభిషేకం చేయబోయే సమయంలో పలికే మాటలు వ్రాయబడ్డాయి. "దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచును ..." (కీ. 45:6). తండ్రియైన దేవుడు యేసును దేవా అని సంబోధిస్తున్నాడు. దీనిని హెబ్రీ రచయిత యిలా తెలిపాడు. "కుమారుని గూర్చియైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది ..." అని ఆయన అన్నాడు (హెబ్రీ 1:8). కీ. 45:6 RSV తర్జుమాలో తండ్రి, యేసును "దేవా" అని పిలిచేది సంపూర్ణంగా ఎత్తివేయబడడం దుఃఖకరం. "నీ దైవిక సింహాసనము నిరంతరము నిలుచును." RSV యేసుకు దైవిక సింహాసనాన్ని యిచ్చి, ఆయన దేవత్వాన్ని తీసివేస్తుంది.

క్రీస్తు నరావతారాన్ని గూర్చిన మరొక ప్రవచనం (ఆయన కన్య గర్భాన జన్మిస్తాడనేది, యెష. 7:14) ఆయన దేవత్వానికి కావలసినది. ఎందుకంటే, ఆయన కన్య గర్భమందే జన్మించలేదనుకో, మనకంటే ఆయన ఎక్కువగా దైవమై యుండడు. ప్రవచనంలోని ఆ వచనమే ఆయనకు "ఇమ్మానుయేలను" పేరునిస్తుంది. అది ఆయన విషయంలో దేవత్వాన్ని సూచించింది. దేవుడు "మనతో ఉన్నాడు" (మత్త. 1:23). కేవలం యింకా ఏ మర్త్యునికైనా, "ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి (నిత్యత్వానికి తండ్రి), సమాధానకర్తయగు అధిపతి" అనే యేసుయొక్క బిరుదులు తగనివై యుండేవే (యెష. 9:6,7).

కుమారుడైన దేవుడు నరరూపుదాల్చుతాడనే మరో ప్రపంచం మీకాచే

యివ్వబడింది. బేత్లెహేములో జన్మించేవాడు అక్కడ ఆరంభమైనవాడు కాడని, ఆయన పురాతన కాలం మొదలుకొని శాశ్వత కాలం ప్రత్యక్షమౌతూనే ఉన్నాడని ఆ ప్రవక్త తెలిపాడు (మీకా 5:2).

యేసు దేవుని కుమారుడుగా స్పష్టమైన, అయితే, అలంకారికమైన వివరణ ముందుగానే యివ్వబడింది (కీ. 2:7). యేసు బాప్తిస్మం పొందినప్పుడు, వినబడునట్లు తండ్రి ఆ బిరుదునే ఉపయోగించాడు, మరలా రూపాంతరపు కొండమీద కూడా ఆయన (తండ్రియైన దేవుడు) అదే బిరుదును ఉపయోగించాడు (మత్త. 3:17, 17:5). అదే ప్రత్యేకమైన భావంతో, ఆయన నీళ్లమీద నడచిన పిమ్మట యేసు దేవుని కుమారుడని ఆయన శిష్యులు ప్రకటించారు (మత్త. 14:33). అలాగే ఫిలిప్పుదేన కైసరయలో, నజరేయుడైన వడ్రంగికి దేవత్వం పేతురుయొక్క ఒప్పుకోలు ఆరోపించింది (మత్త. 16:16).

యేసుకు యెహోవా సాక్షులు "ఒక దేవత" "a god" (యోహాను 1:1)గా తగ్గించిన లేఖన భాగాన్ని, బైబిలు పండితులు చేసిన సరియైన తర్జుమా యేసు "దేవుడు" అని చూపుతుంది. "ముగ్గురైయున్న" అనే భావనను తొలిగించాలనే ప్రయత్నంలో యెహోవా సాక్షులు బహు దేవతా వాదంలోనికి దిగారు. "దేవుని" నుండి యేసును "ఒక దేవత" (a god)కు తగ్గించడంలో (అసలైన గ్రీకు ప్రకారమని వారంటారు), 6వ వచనం గుండా దాన్ని తీసికొని వెళ్లలేకపోయారు. ఎందుకంటే బాప్తిస్మమిచ్చు యోహాను "ఒక దేవత" (a god) వద్ద నుండి పంపబడిన మనుష్యుడని తర్జుమా చేయడానికి వారు తెగించారు (అక్కడ గ్రీకు మార్చబడలేదు). పైగా, యోహాను 20:28లో, "నా ప్రభువా, ఒక దేవత" అని తోమా యేసును గూర్చి అన్నట్టు తర్జుమా చేయడానికి వారికి ధైర్యం చాలదు (అక్కడ కూడా గ్రీకు అలాగే ఉండిపోయింది). యేసు కేవలం "ఒక దేవత" (a god) అని నమ్ముతారే గాని, తోమా అలా తలంచినట్టు వారు చెప్పుకోరు.

ఆయనను దేవునితో సమానునిగా చేయజూచిన ఎవనినైనా యేసుయొక్క శత్రువులు ఎదిరించారు (యోహా. 5:18). అయితే క్రీస్తుయొక్క సహజ గుణం ఎలాటిదంటే - ఆయన దేవునితో సమానుడని చెప్పుకొనడంలో ఏ దోపిడి జరగలేదని పౌలు స్థిరపరచాడు (ఫిలి. 2:6). ఈ భావంలో, తానును తండ్రియును ఏకమై యున్నట్టు యేసు అన్నాడు (యోహా. 10:30). వారు ఒక్క వ్యక్తి అయ్యుండడంలో

ఏకమై యుండలేదు, కాని తన తండ్రి ఎంతగా దేవత్వపు లక్షణం కలిగియున్నాడో యేసు కూడా అంతే దేవత్వపు లక్షణం కలిగియుండడంలో ఏకమై యున్నారు.

తండ్రితో ఏకమైయున్నట్టు చెప్పుకున్నది తన్ను రాళ్లతో కొట్టజూచినవారికి ఆయన "దేవుడు" అని చెప్పుకున్నట్టు స్పష్టంగా అర్థమయ్యింది (యోహా. 10:33). భూసంబంధమైన కుమారుడు తన తండ్రివంటి రక్తమాంసాలు కలిగియున్నట్టే, తన తండ్రివంటి సహజ లక్షణాన్నే యేసు కలిగియున్నాడు (*charakter tes hupostaseos autou;* హెబ్రీ 1:3). ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు (the exact duplicate of His substance).

యేసు తన తండ్రి "వంటి" (*humoios*) వాడు అని నాల్గవ శతాబ్దంలో ఆరియస్ వాదించాడు, కాని తన "తండ్రివలె" ఆయన అదే (substance) మూర్తిమంతము కలిగినవాడని అథానియస్ అన్నాడు. దేవునియొక్క పరిపూర్ణతలో యేసు ఏ కొరత లేనివాడు, ఎందుకంటే దేవత్వముయొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా ఆయనయందు నివసిస్తుంది (కొల. 2:9)]. (సేకరణ : ట్రూత్ ఫర్ టుడే, దేవుని గూర్చిన అధ్యయనం (బెంగుళూరు 2022) pp 34-37).

యేసును గూర్చిన జ్ఞానము మానవుడెవడును తనంతటతానే కలిగి యుండలేడు గాని అతడు ఆత్మద్వారా బోధింపబడవలెను ఈ సత్యము మన ఏకలవ్య శిష్య బృందము తెలుసుకోవలసి యున్నది.

BOOK-REVIEW జి. సుదర్శనం, చెన్నై Cell: 09283136662

## హబక్కూకు

### మూడవ అధ్యాయము

B. శక్తిగా దేవునికి స్తుతి (3:4-7) ఇది ఒక పద్యరూపములో యున్న పాఠ్యభాగము.

1) దేవునియొక్క శక్తియొక్క ప్రభావములకు స్తుతి. సూర్యకాంతితో సమానమైన ప్రకాశము కనబడుచున్నది. ఆయన సమీపింపరాని తేజస్సులో నివాసము చేయుచున్నాడు (1 తిమో. 6:16). ఆయన ప్రభావము భూమ్యాకాశములకు పైగా నున్నది (కీ. 148:13).

2) ఆయన నిలబడగా భూమి కంపించును ఆయనను చూడగా జనులు తొలుగుదురు. ఇది దేవునికి భయపడండి అనే సందేశాన్ని తెలుపుతుంది (6వ). ఆయన నడువగా అగ్నిమైనమువలె కరుగుతుంది. పర్వతములు కరిగిపోతుంది. లోయలు విడిపోతుంది. వాటముమీద పోసిన నీరు పారునట్లు అవి కరిగిపోతుంది (మీకా 1:4).

ఆయన సముద్రమును గద్దించి ఆరిపోజేయును (మీకా 1:4). అన్వహింపు "కుమారుడు తండ్రిని ఘనపరచును గదా దాసుడు తన యజమానుని ఘనపరచును గదా నా నామమును నిర్లక్ష్యపెట్టు యాజకులారా, నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడు వాడెక్కడున్నాడు" (మలాకీ 1:6).

## C. సంకల్పమునుబట్టి దేవునికి స్తుతి

1) నీవు జనులను రక్షించుటకు బయలుదేరుచున్నావు నీవు నియమించిన అభిషిక్తుని (మెస్సీయా) రక్షించుటకు బయలుదేరుచున్నావు (13వ).

2) అభిషిక్తుడు క్రీస్తును రప్పించి - రక్షించును తండ్రియైన దేవుడు. క్రీస్తు అను మాటకు అభిషిక్తుడని అర్థం. "కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పముచొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను" (ఎఫె. 1:8-10). ఈ సంకల్పమునుబట్టి హబక్కూకు ముందుగానే తన ప్రవచనము ద్వారా దేవునికి స్తుతి చెల్లించెను.

## మొదటి అధ్యాయమునందున్న విశేషములు

ప్రవక్తయైన హబక్కూకుయొక్క ఫిర్యాదులు ఆయన ఆందోళన అందు కొరకైన సమాధానాలు తెలుపబడినవి.

## రెండవ అధ్యాయమునందున్న విశేషములు

నీతిమంతుడు విశ్వాసమువలన బ్రతుకును (2:4). దుష్టత్వపు ఉనికిలో దేవుని మంచితనాన్ని రక్షణయొక్క ఉద్దేశాన్ని గ్రహించలేనితనాన్ని తెలుపుతుంది. ఇది దేవుని ఏర్పాటునకు మూలమై యున్నది. "ఎందుకనగా నీతిమంతుడు విశ్వాసము మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసము మూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడు చున్నది" (రోమా 1:17).

నీతిమంతుడు విశ్వాసము మూలముగ జీవించును (గల. 3:12). నా యెదుట నీతిమంతుడైనవాడు విశ్వాసము మూలముగా జీవించును. కాని అతడు వెనుక తీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోషముండదు (హెబ్రీ 10:38) అని జతచేయబడి యున్నది. ప్రవక్తయొక్క ప్రశ్నలకు జవాబు మాత్రమే కాక; దైవీకమైన నీతిసూత్రములు క్రొత్త నిబంధనకు ఆధారములై యున్నవి.

<u>మూడవ అధ్యాయమునందున్న విశేషములు</u>

భక్తిపూర్వకమైన స్తుతి గీతాలాపన జరిగింది

## అన్వహింపు (APPLICATION)

నీతిమంతుడు విశ్వాసమువలన జీవిస్తాడు. ఇది పరలోకపు వర్తమానము. తనకు అనుకూలముగాయున్నా అనుకూలముగా లేకపోయినా జీవిస్తాడు. పరిస్థితుల ప్రభావాలకు భయపడడు. విచిత్రాలు-విడ్డూరాలు జరిగిన విశ్వాసిగానే యుంటాడనే సూత్రమును నేర్పినది (హబ. 3:17-19).

<u>ఈ భాగమందు యెరూషలేముయొక్క దుస్థితి వర్ణించబడింది విశ్వాసమువలన బ్రతికే బ్రతుకు వర్ణించబడింది</u>

(1) అంజూరపు చెట్లు పూయకుండినను (2) ద్రాక్షాచెట్లు ఫలింపకపోయినను (3) ఒలీవ చెట్లు కాపు లేక యుండినను (4) చేనిలోని పైరు పంటకు రాకపోయినను (5) గొర్రెలు దొడ్డిలో లేకపోయినను (6) సాలలో పశువులు లేకపోయినను (7) నేను యెహోవాయందు ఆనందించెదను నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను. ప్రభువగు యెహోవాయే నాకు బలము. ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె జేయును ఉన్నత స్థలములమీద ఆయన నన్ను నడువజేయును (హబ. 3:17-19).

## ముగింపు:

హబక్కూకు గ్రంథము పరిచయం చేయబడింది. ఉద్దేశము, చర్చనీయాంశము వివరించబడింది. ప్రవక్తయొక్క ప్రశ్నలకు దేవునియొక్క జవాబు అందించబడింది. యెరూషలేముయొక్క దుస్థితి వర్ణించబడింది. విశ్వాసమువలన బ్రతికే విశ్వాసి యొక్క రూపము తెలుపబడింది. ఇందు దేవుడనుగ్రహించిన అభయు తెలిపే విశేషమైన సందేశము. విశ్వాసివైతే విశ్వాసిగానే జీవించు, సమస్తమును నేనే ఏలుబడి చేస్తున్నాను పరిస్థితులనుబట్టి ఆందోళన చెందవద్దు (1 తిమో. 6:15).

# "నీవు ఏ గుంపులో ఉన్నావు?"
# What group are you in?

ఓ. శ్రీధరరావు, PT School
9154927278

**మూలవాక్యము:-** అపొ.కా. 8వ అధ్యా.

**పరిచయము:-** ప్రభువునందు ప్రియమైన పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు తెలియజేయుచున్నాను. మనయొక్క ప్రసంగ అంశము నీవు ఏ గుంపులో ఉన్నావు అనే గొప్ప సందేశము. అపొ॥కా॥ 8వ అధ్యాయము నుండి చూచినట్లు అయితే నాలుగు రకాల గుంపులను మనము చూడవచ్చును. వాటిని క్రింది విధముగా పరిశీలింతుము.

**1) శ్రమలను అనుభవిస్తున్న గుంపు (అపొ.కా. 8:1-3):-** ఈ వాక్యభాగమునందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి. భక్తిగల మనుష్యులు స్తెఫనును సమాధి చేసెను. మరియు అతనిని గూర్చి బహుగా ప్రలాపించిరి. సౌలు అయితే ఇంటింటజొచ్చి పురుషులను స్త్రీలను ఈడ్చుకొనిపోయి, చెరసాలలో వేయించి సంఘమును పాడుచేయుచుండెను. ఇంతటి భయంకరమైన శ్రమలు ఆదిమ సంఘమునకు కలిగెను కనుక ప్రాణమును కాపాడుకొనుటకు ఆయా ప్రాంతములు చుట్టుప్రక్కల ప్రదేశములకు చెదరిపోయిరి. ఈ విధంగా శ్రమలను అనుభవిస్తున్నారు.

**2) సువార్తను ప్రకటించుచున్న గుంపు (అపొ.కా. 8:4-5):-** కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి. ఈ వాక్యభాగమునందు

మనము గమనించినట్లయితే చెదరిపోయినవారు వివిధమైన పనులు, కార్యకలాపాలకు పోకుండా క్రీస్తును ప్రకటించుచుండిరి. అందులో ప్రాముఖ్యముగా చెప్పుకోదగిన వ్యక్తి ఫిలిప్పు, సమరయ పట్టణమువరకు వెళ్లి క్రీస్తును ప్రకటించుచుండెను. జన సమూహములు విని ఫిలిప్పు చేసిన సూచకక్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచిరి. మరియు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను. కనుక వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగునని పౌలు రోమీయులకు 10:17 చెప్పినట్లు సమరయులు సువార్త వినుటవలన క్రీస్తును విశ్వసించిరి. కనుక సువార్త ప్రకటింపబడుట, వినుట, లోబడుట, బాప్తిస్మము పొందుట చాలా ప్రాముఖ్యమైన సంగతిగా మనము తెలుసుకొనగలము (మత్త. 28:19-20, మార్కు. 16:15-16, రోమా 10:15).

**3) గారడీలు నమ్ముచున్న గుంపు (అపొ.కా. 8:9-11):-** ఈ వాక్యభాగమునందు సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీ చేయుచు ప్రజలు అందరిని విభ్రాంతిపరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవానివరకు అందరు దేవుని మహాశక్తి యనబడినవాడు ఇతడే అని చెప్పుకొనుచు అతనిని లక్ష్యపెట్టిరి. కనుక అతడు బహుకాలము గారడీలు చేయుచు జనులను విభ్రాంతిపరచుచున్నాడు. నేడు చాలామంది సువార్తను ప్రకటించుట మాని గారడీలు చేయుట ద్వారా జనములను ఆకర్షించాలని చూచుచున్నారు. ఉదా:- దెయ్యములను వెళ్లగొట్టుట, రోగములను బాగుచేయగలమని చెప్పుట, అద్భుతములు చేయుదమని చెప్పుట మొదలగు అనేక గారడీతో ప్రజలను ఆకట్టుకొనుటకు ప్రయత్నించుచున్నారు. అలాగునే పైన చెప్పబడిన వాక్యభాగమునందు సమరయులు కూడా గారడీలు బాగా నమ్మినారు. అయితే ఫిలిప్పు, గారడీవాడైన సీమోనుకు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా సీమోను, అక్కడ ఉన్న ప్రజలు బాప్తిస్మము పొందిరి. సీమోను, ఫిలిప్పును ఎడబాయకుండెను. కాబట్టి క్రీస్తు సువార్తను మాత్రమే ప్రకటించి క్రీస్తు నొద్దకు నడిపించాలి. మరి ఏ విధమైన ఆశలు చూపి అయినను, మనము వారిని ఆకర్షిస్తే గారడీల ద్వారా ఆకర్షించినట్లు అగును.

**4) దేవుని వాక్యమును అంగీకరించిన గుంపు (అపొ.కా. 8:14-16):-** మరియొక ఆసక్తికరమైన విషయము ఏమిటంటే సువార్త వాక్యము వినినవారు అనగా పురుషులు,

స్త్రీలు బాప్తిస్మము పొందుట. అంతవరకు జరగని గొప్ప క్రియ ఇక్కడ జరుగుట చూడగలము. పరిశుద్ధాత్మను పొందవలెనని పేతురును, యోహానును వారి కొరకు చేతులు వారిమీద ఉంచి ప్రార్థన చేసిరి. అప్పుడు వారు పరిశుద్ధాత్మను పొందియుండిరి.

మరియు ఇదియుగాక నపుంసకునికి ఫిలిప్పు యేసుని గూర్చిన సువార్తను ప్రకటించెను (అపొ.కా. 8:35-39). అప్పుడు ఫిలిప్పు నపుంసకుని బాప్తిస్మము ఇచ్చెను. కనుక ఈ విధముగా క్రొత్త నిబంధనలో అనేక పర్యాయములు సువార్త ప్రకటింపబడిన వెంటనే సువార్తను విని విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తును ఒప్పుకొని బాప్తిస్మము పొందినట్లు చూచుచున్నాము.

**ముగింపు:-** పైన చెప్పబడిన విధముగా నేడు మనము క్రీస్తు విషయములో ఎదురయ్యే శ్రమలను అనుభవింపగలుగుచున్నామా! వాటికి దూరముగా ఉండాలని ప్రయత్నించుచున్నామా! అలాగునే శ్రమలలో దేవుని వాక్యమును, సువార్తను బోధింపగలుగుచున్నామా లేక గారడీలు చేయుటద్వారా సువార్త ప్రకటింపగోరు చున్నామా, మనము సువార్తను బోధింపగలిగితే తప్పకుండా వినేవారు, అంగీకరించే వారు ఉంటారు. తద్వారా వారు సువార్తకు లోబడి బాప్తిస్మము పొందుదురు. అప్పుడు క్రీస్తు సంఘములో చేర్చబడుదురు. తద్వారా క్రీస్తు సంఘ విస్తరణ ఎక్కువగా జరుగుతుంది. అనేకులు క్రీస్తుని అంగీకరించి నూతన సృష్టిగా చేయబడుదురు. కనుక మనము ఏ గుంపుకు చెందినవారము అని మనలను మనము ప్రశ్నించుకుందుము. కనుక క్రీస్తు ప్రకటించే మంచి గుంపువలెను శ్రమలను అనుభవించే గుంపువలెను ఉందుము. అలాగున ఉండుటకు దేవుని సహాయము మనకు మెండుగా అనుగ్రహింపబడాలని ప్రార్థించుదుము. అందరికి వందనములు.

## ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-103

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేయు చున్నాను. ఈ ఏప్రియల్ నెలంతా కూడా ఖాళీ లేకుండగా ఆ మహాదేవుడు ఆయన పనిలో మా భార్యాభర్తలిరువురిని బహుగా వాడుకొన్నందుకు ఆయనకు వేలాది స్తుతులు చెల్లించుచున్నాను.

ఈ దినములలో చాలామందికి దేవునిపట్లగాని ఆయన కార్యములపట్లగాని శ్రద్ధ లేకపోవుట చూడగా నాకు చాలా విచారముగా వున్నది. మనకు ఇష్టమొచ్చినట్లు ఒక పనిని జరిగించి ఇది దేవుని మహిమార్ధమై చేసాము అని చెబుతాము. మనమెంత అబద్ధికులము. ఒక పెళ్లిలో గాని లేక ఏదైనా కార్యక్రమములో గాని మన ఆచారములను మన పద్ధతులను అన్యవిధమైనటువంటివి అన్నీ చేస్తూ ఇది దేవునికి మహిమ అంటున్నాము. దేవునిని శ్రద్ధగా వెతికేవారు గానీ, ఆయన చిత్తమును నెరవేర్చేవారు గాని కొదువైనారు ఈ దినములలో.

అపొ॥పౌలుగారు ఫిలిప్పీయులకు వ్రాస్తూ అంటున్న మాటలను చూడుడి.

అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు (ఫిలి 2:21).

ప్రియసోదరీ మనం ఉదయము మొదలుకొని రాత్రిపడుకొనే వరకు కూడా మన సొంత పనులనే చూసుకుంటూ వుంటాము ఇంక దేవునికి ఎక్కడ సమయమును ఇస్తున్నాము, ఆయన కార్యములను ఎక్కడ శ్రద్ధగా వెతుకుచున్నాము.

కాబట్టి మీరు భోజనము చేసినను పానముచేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి (1 కొరి. 10:31).

ఒక క్రైస్తవ స్త్రీగా మనం ఏమి చేసినప్పటికిని అనగా ఆఖరికి భోజనము చేసినను పానము చేసినను దానిద్వారా కూడా దేవునికి మహిమ కలగాలి ఇది ఎలాగుననగా అన్యుల విందులలో మనం పాలుపంచుకొనకూడదు అదేవిధముగా విగ్రహార్పితమైనది ఏదియు కూడా మనం ముట్టకూడదు. ఆఖరికి క్రైస్తవ గృహములలో మనం భోజనము చేసినా లేక మన గృహములో భోజనము చేసినా మనం కేవలం ప్రార్థన ద్వారానే ఆ భోజనపదార్థములను శుద్ధిచేసుకొనగలము.

ఇక తినే ఆహారం విషయములోనే క్రైస్తవులు ఇంత జాగ్రత్తగా వుండాలని మనకు బైబిలు గ్రంథము హెచ్చరిస్తూ వుంటే మరి మన జీవితములలో మనం చేసే పొరపాట్లు, అన్యాచారములు, అల్లరికూడిన చేష్టలు, మన వేషభాషలందు ఎంత అపవిత్రమైన జీవితములను మనం జీవిస్తున్నామో మనల్ని మనం పరిశీలించుకోవాలి.

మనం ఎక్కడికెళ్లినా మనకంటూ ఒక క్రైస్తవ స్త్రీగా ప్రత్యేకమైన గుర్తింపు వుండాలి. అంతే కానీ అన్యులవలే అల్లరిచిల్లరిగా మనం వుంటే వారికి మనకు తేడా ఎక్కడిది?

నేను కొందరిని గమనిస్తూ వుంటాను వివాహాలలో లేక ఏదైనా ప్రత్యేకమైన కూడికలలో ఒక నలుగురు స్త్రీలు పోగైనప్పుడు అక్కడ అస్సలు దేవునికి మహిమ అనేటువంటిది వుండదు. కారణం వారు కేవలం శరీరసంబంధమైన విషయములను గూర్చియే మాట్లాడుకుంటారు లేక అన్యులవలే నగల గురించి వారి గొప్పలు గురించి వారికున్న బంగ్లాలు గురించి మాట్లాడుకుంటూ వుంటారు. లేక ఇతరుల గురించి చెడుగా మాట్లాడుకుంటారు అటువంటివారివద్ద నాకు ఒక్క నిముషము కూడా కూర్చోబుద్ది అవ్వదు. ఎందుకనగా వీరికి చీరలమీద నగలమీద ఉన్న మక్కువ.

దేవుని సేవకులు ఏమి వాక్యము చెబుతున్నారు కనీసం బైబిల్ తెరచి చూద్దామని గాని ప్రార్థన చేసేటప్పుడు స్త్రీ ముసుకు వేసుకోవాలనే ఇంకిత జ్ఞానమును కూడా వీరు మరతురు. ఇలాంటి వారు దేవునిని ఎలాగున మహిమపరచగలుగుతారు.

గనుక ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి (ఎఫె. 5:10).

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## ప్రభు రాకడకు - మనసిద్ధపాటు

**మూలవాక్యము:**

సహోదరులారా, ఆ కాలములను గూర్చియు ఆ సమయములనుగూర్చియు మీకు వ్రాయనక్కరలేదు. రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును. (1 థె 5:1, 2)

**ముఖ్యఉద్దేశ్యము:**

క్రీస్తునందు పరిపూర్ణ విశ్వాసముతో ప్రభు రాకడను ఎదుర్కొనగలుగుట.

**ఉపోద్ఘాతము:-**

పరలోకమును ఆశించు మనము ఆ పరలోకముకొరకు ఆ పరలోక నాయకుని కొరకు ఎలా సిద్ధపడవలసినవారమో మనము గ్రహించాలి, విశ్వాసమే లేనియెడల అది ఎలా సాధ్యమగును. లూకా 18:8. అందువలన మనలో విశ్వాసము వున్నదో లేదో పరీక్షించుకొనుట అవసరమని అపొ॥ పౌలు 2 కొరి. 13:5 లో తెలిపెను.

**చర్చనీయాంశము:**

I. ప్రభు రాకడ దినముయొక్క వర్ణన

ఎ) రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో అలాగుననే ప్రభు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును. 1 థెస్స. 5:2

బి) ప్రభువైన యేసు దినమందు. 1 కొరి. 5:5

1) శరీరేచ్ఛలు నశించితేగాని ఆత్మ రక్షించబడదు.

2) పాపము చేసినవానిని సాతానుకు అప్పగించుట నీతిమంతుల పని.

3) సాతాను దేవుని క్రమశిక్షకునిగా ఎదురుచూచుట

4) ఇది ఆత్మలో నీతియొక్క విధానము

సి) ఆ దినమున దేవుని ఉద్దేశ్యము

1) దేవుడు లెక్క అడుగును

2) దేవుడు న్యాయమంతుడు

3) కాబట్టి క్రైస్తవులు పరిశుద్ధమైన ప్రవర్తన గలవానిగా భక్తితో జీవించవలెను.

II. ప్రభువు రాకడను గూర్చి పౌలు 3 విషయములు వ్రాయుచున్నాడు.

ఎ) పరలోకము నుండి మేఘమండలము నుండి కనిపించేట్టుగా ప్రభువు క్రిందికి దిగి వస్తున్న విధానము. అపొ.కా. 1:11, 1 థెస్స. 1:10

బి) క్రీస్తు మండుచున్న అగ్నితో వచ్చును. నిర్గ. 3:2, యెష. 66:15,16, 2 పేతు. 3:10

ఇది అవిధేయులకు ప్రతీకారము చేయుట ఇదే ప్రభువు చేయు శుద్ధీకరణము గోధుమల నుండి, గురుగులను, వేరు చేయుట

సి) శక్తిమంతులైన తన దూతలతో వచ్చును. 1 థెస్స. 3:13, యూదా 14-16

డి) భక్తిహీనుల కార్యము

1) వారు దురాశతో నడుచుకొందురు

2) లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడుదురు

3) సణుగువారును

4) తమ గతిని గూర్చి నిందించువారునై యున్నారు

5) వారి నోరు డంభమైన మాటలు పలుకును

ఇ) ప్రభు మాటలను అంగీకరించువాడు తండ్రిని అంగీకరించును. యోహా. 12:47-50

1) ఎవరి మాటలు-47

2) క్రీస్తును నిరాకరించువాడు-48

3) క్రీస్తు మాటలు తండ్రివలన కలిగినవి-49

4) తండ్రి అజ్ఞానము నిత్యజీవము-50

నీకు నిత్యజీవము కావలెనా క్రీస్తు మాటలను అంగీకరించుము-ఆయన మాటయే తీర్పును.

ఎఫ్) ప్రభు రాకడ సమయం. 2 థెస్స. 2:1-12

1) మెరుపువలే. మత్త. 24:27

2) ఈ రాజ్యసువార్త సకల జనులకు ప్రకటించును. మత్త. 24:14

3) అంత్యక్రీస్తు వచ్చిన తరువాత. 2 థెస్స. 2:1-4

4) చివరి బూర మ్రోగగా. 1 కొరి. 15:51-58

5) ఆ దినమెట్లుండును. మత్త. 24:37-47

6) దేవుని సేవకులు ఎలాంటి హెచ్చరికను ఇవ్వవలెను. 2 తిమో. 2:24-26

The purpose of Lord 2nd coming

జి) ప్రభువు రాకడలో ముఖ్యమైన విషయములు ప్రయోజనములు

1) ప్రభువు మన కొరకు ఏర్పాటుచేసిన స్థలమునకు మనలను తీసుకొనిపోవుటకు. యోహా. 14:33

ఎ) ఇందుగల మూలాంశములు

1) నేనుండు స్థలమునకు నాయొద్ద నుండుటకు

2) అయితే ఆయన ఎలా వస్తారు. అపో.కా. 1:11

3) ఆయనను ప్రేమించినవారి కొరకు యోహా. 12:26

4) ప్రభువు ఎక్కడ వుండునో తనను ప్రేమించువారును అక్కడనే నుందురు. యోహా. 17:24

5) సదాకాలము ప్రభువుతో నుండుటకు. 1 థెస్స. 5:17-18

బి) మృతులు లేపుటకు. 1 థెస్స. 4:13-18

సి) మరణమును నాశనము చేయుటకు. 1 కొరి. 15:26

డి) ఏర్పరచినవారిని ప్రోగుచేయుటకు. మత్త. 24:31

ఇ) లోకమునకు తీర్పు తీర్చుటకు. మత్త. 25:32-46

ఎఫ్) విశ్వాసులు మహిమపర్చబడుదురు. కొల. 3:4

జి) దేవుని ప్రజలకు బహుమానము కలదు. మత్త. 16:27

హెచ్) ఏ గుంపులో నీవు, నేను వుంటాము? భౌతికమరణమనేది ఒక ముగింపును, నిత్యత్వమునకు ప్రారంభమునై యున్నది. 1 కొరి. 15:25-26

ప్రభువు వచ్చు విధానము. మత్త. 24:30-31

1) ఆకాశ మేఘారూఢుడై వచ్చును. దాని. 7:13, జెక. 12:12, ప్రక. 1:7

2) అగ్నిజ్వాలలో ప్రత్యక్షమై. 2 థెస్స. 1:6-8

ఎ) సువార్తకు లోబడనివారికిని. ప్రక. 19:8, 14:13, క్రీ 79:5,6 (ఆసాపు)

3) దేవుని దూతలలో. మత్త. 25:31

4) దొంగవలె వచ్చును. 1 థెస్స. 5:2,3

5) తన మహిమతో. మత్త. 25:31

**ముగింపు:**

నీవేలాగు ఉపదేశము పొందితివో యేలాగు వింటివో జ్ఞాపకము చేసికొని దానిని గైకొనుచు మారుమనస్సు పొందుము. నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడియను నీమీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు (ప్రక. 3:3). ప్రభువు వచ్చి యే దాసులు మెలకువగా ఉండుట కనుగొనునో ఆ దాసులు ధన్యులు, అతడు నడుము కట్టుకొని వారిని భోజనపంక్తిని కూర్చుండబెట్టి, తానే వచ్చి వారికి ఉపచారము చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు అతడు రెండవ జామున వచ్చినను మూడవ జామున వచ్చినను (ఏ దాసులు) మెలకువగా ఉండుట కనుగొనునో ఆ దాసులు ధన్యులు. దొంగ యే గడియను వచ్చునో యింటి యజమానునికి తెలిసినయెడల అతడు మెలకువగా ఉండి, తన యింటికి కన్నము వేయనియ్యడని తెలిసికొనుడి. మీరు అనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుక మీరును సిద్ధముగా ఉండుడని చెప్పెను (లూకా 12:37-40).

# బైబిలు నందు ఆసక్తి కలిగిన వారందరికి గొప్ప సువర్ణావకాశం

ప్రీచర్స్ ట్రైనింగ్ స్కూల్, కాకినాడ వారి ద్వారా
2022 ఆగష్టు నుండి నూతనముగా ప్రారంభించబోయే

# దూర విద్యాభ్యాసము ద్వారా బైబిలు తర్ఫీదు

## DISTANCE EDUCATION IN BIBLE

**Education for Eternity** (నిత్యత్వము కొరకైన బైబిలు విద్య)

భారతదేశ, క్రీస్తుసంఘ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిలు తర్ఫీదును అందించి, సక్రమముగా పూర్తిచేసినవారికి B.Th డిగ్రీ అందించుచున్న ఏకైక బైబిలు కళాశాల

## కోర్సు వివరములు

- కోర్సు వ్యవధి : 2 సంవత్సరాలు     మీడియం : తెలుగు మాధ్యమంలో మాత్రమే.
- ప్రతి సెమిస్టర్‌కు అవసరమైన టెక్స్ట్ బుక్స్ అన్నియు మా యొద్దనే వెలకు లభించును.
- బుక్స్‌ను మీ ఇంటి యొద్దనే వుండి చదువుచు, ప్రతి పాఠము వెనుక ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయవలెను. సబ్జెక్ట్ వారిగా ఇచ్చిన Thesis (థీసీస్) వ్రాయవలెను.
- సెమిస్టర్ మధ్య కాలంలో మీరు చదువుచున్న సబ్జెక్టుపై ఏవైనా ప్రశ్నలు వున్నట్లయితే వాట్సప్ ద్వారా సదరు ఉపాధ్యాయులతో మీ ప్రశ్నలకు జవాబులు పొందవచ్చును.
- సెమిస్టర్ చివరి సమయంలో నిర్ణయించబడిన పరీక్ష ఫీజును చెల్లించి, ఒకవారం మొత్తం స్కూలు నొద్దనే వుండి మీకు కేటాయించిన పరీక్షలు వ్రాసి, మంచి గ్రేడును పొందవలెను.
  ఈ సమయము ముందుగా మీకు తెలుపబడును.
- పరీక్షలు వ్రాసి, ఉత్తీర్ణత పొందినవారు మాత్రమే తదుపరి సెమిస్టర్‌కు ప్రమోట్ చేయబడుదురు.

భారతదేశంలోనే కాక, ప్రపంచ నలుమూలల్లో వున్న తెలుగువారందరూ ఈ కోర్సు చేయుటకు అర్హులు
(వీరికి ఆన్‌లైన్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును)

**ఇతర వివరముల కొరకు సంప్రదించండి**


**డైరెక్టర్**

[illegible] ఎడ్యుకేషన్, పి.టి.స్కూల్,
[illegible]నగర్, [illegible], కాకినాడ-16

ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
ఈమెయిల్: kedarisetti_2000@yahoo.com

ప్రార్థించండి సిద్ధపడండి

# ALL DAY SINGING

## తేది : 2022 డిశంబరు 23

## సమయం : ఉ॥ 9 - మ॥ 3

క్రీస్తు సంఘములోని వారందరు అర్హులు

మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయబడును

స్థలము: గార్డ్నర్-హైక్ ఎవాంజిలిజమ్ సెంటర్ (ఏసి)
పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఆహ్వానించువారు : డా॥కె.జి.కుమార్, 9849031095

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్చుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్ (పురుషులకు మాత్రమే)**
వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**అందరికి నెలసరి స్టైఫండ్ రూ.500**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును**

ప్రవేశం ఉచితము


**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com